ప్రజాశక్తి

Vol. 2, no. 103

(Apr. 18, 1947)

బెజవాడ, 1947

Record no. 683

Prajāśakti

Vol. 2, no. 103

(Apr. 18, 1947)

Bejavāḍa, 1947

Record no. 683

Regd. No. 4486
4 పేజీలు అణా
ప్రజాశక్తి
కమ్యూనిస్టు దిన పత్రిక
సంపుటి 2] బెజవాడ 18-4-47 శుక్రవారం [సంచిక 103

అఖిలభారత సంపాదక సభ

మదరాసు, ఏప్రిల్ 17

అఖిలభారత సంపాదక మహాసభ శుక్రవారం 3 గంటలకు మౌంటురోడ్డులోని ప్రభుత్వ భవనంలో సమావేశమవుతుంది. ముందుగా 11 గంటలకు స్థాయిసంఘం సమావేశం జరుగుతుంది.

అస్సాంలో లీగునాయకుల అరెస్టు

షిలాంగ్, ఏప్రిల్ 18

అస్సాం రాష్ట్ర లీగు అధ్యక్షుడు మౌలానా అబ్దుల్ హమీద్‌ఖాన్, ముస్లిం వాలంటీర్ల సంఘ అధ్యక్షుడు మయినుద్దీన్ అహ్మద్ చౌధరిగారలను 3 నెలలు ప్రభుత్వం 'డిటైన్' చేసింది.

మరికొందరు లీగునాయకులపై కొన్ని ఊళ్ళు వదల కూడదని నిర్బంధాజ్ఞలు జారీఅయినవి.

యూనియన్ అధికారాలు
రాజ్యాంగసభ కమిటీ చర్చలు

బ్రిటిష్ డబ్బుతినే కొందరు మాలికులు ప్రజా ప్రతినిధులు కారు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18

రాజ్యాంగ నిర్మాణసభ నియమించిన యూనియన్ అధికారాలకమిటీ సమావేశమై కొన్ని నిర్ణయాలు చేసింది. విదేశాంగనీతి, రక్షణ, రవాణాశాఖలను గూర్చి, ఆశాఖలను పాలించేందుకు అయ్యేఖర్చులకు తగినడబ్బు నెలా సంపాదించాలి. అనే అంశాన్నిగూర్చి ఈ కమిటీ నివేదికను సమర్పించవలసి ఉన్నది.

ఏ మూడు శాఖలక్రిందికి ఏ పరిపాలనా విషయాలువస్తాయో ఈ కమిటీ ఒక జాబితాను తయారుచేసింది. ఈరోజు సంస్థాన ప్రతినిధులు కూడ సమావేశంలో పాల్గొని కొన్ని విమర్శలుచేశారు ఈ విమర్శలను దృష్టిలో ఉంచుకొనితరిగి ఈజాబితాను పరిశీలిస్తున్నారు.

గత మాసంలో ఈ కమిటీ చాలాసార్లు సమావేశమై తాత్కాలికంగా కొన్నినిర్ణయాలు చేసింది. ఇప్పుడు సంస్థాన ప్రతినిధులు సూచించిన విమర్శలను పరిశీలించేందుకు ఒకఉపసంఘాలను నియమించారు. రేపు కమిటీ సంపూర్ణ సమావేశం జరుగుతుంది.

బ్రిటిష్‌ప్రణాళికలో యూనియన్ అధికారంక్రిందికి విదేశాంగ, రక్షణ, రవాణాశాఖలు వస్తాయని ఉంది. అంతేకాక అందుకు అవసరమైనడబ్బును రాబట్టుకొనేందుకూడ యూనియన్‌కుఅధికారముంటుందనిఅందులో ఉంది. కాని అప్పుడే ఈ శాఖలక్రిందికి ఏవేవి వస్తాయన్న అంశంలోని వాదాలు బయలుదేరాయి. నెహ్రూ మాట్లాడుతూ రక్షణశాఖక్రిందికిఆయుధఫ్యాక్టరీలు,ప్లానింగు మొదలైనవికూడ వస్తాయన్నారు. లీగు నాయకులు లేదన్నారు. అందుకనే ఇప్పుడీ కమిటీ ఒక జాబితాను తయారుచేసింది. ఈ నివేదిక పూర్తి అయినతర్వాతనే దీని ననుసరించి రాష్ట్ర, కేంద్రప్రభుత్వాల అధికారాలలో నిపరీతాలు రాకుండా రాజ్యాంగచట్టం నిర్మించడము జరగాలి.

ఇవేకాక బ్రిటిష్ ప్రణాళికలోలేని వివరాలనుకూడ వీరు తయారుచేయవలసి వస్తుంది ఉదాహరణకు విదేశాంగ, రక్షణ, రవాణా శాఖల పాలనకు కావలసిన డబ్బును సేకరించడానికి యూనియనుకు అధికారముందని మాత్రమే బ్రిటిష్ ప్రణాళికలో ఉంది. ఆ డబ్బును ఎలా రాబట్టాలి, దట్టరీత్యా దానికెలా విధించాలి, అందుకు తగిన అందుకు వ్యాయస్థానం ఏర్పాటేమిటి? ఇవన్నీ ఈ కమిటీ తేల్చవలసి ఉంటుంది. ఖచ్చితంగా యూనియన్, రాష్ట్ర ప్రభుత్వాధికారాలను ఈ కమిటీ తేలిస్తేగాని రాజ్యాంగసభ కార్యక్రమం నడవదు. రేపటి సమావేశంలో ఈ నివేదికను చర్చిస్తారు.

ప్రధాన హక్కుల కమిటీ

రాజ్యాంగసభ నియమించిన ప్రధాన హక్కుల కమిటీ మూడురోజులు కృపలానీ అధ్యక్షతను సమావేశమయింది. నివేదికను తయారుచేయడం పూర్తిఅయింది. ఈ నివేదికను రాజ్యాంగసభ సలహాకమిటీకి ఏప్రిల్ 12 దాఖలు చేస్తారు.

కాంగ్రెస్ అధ్యక్షుడు వైస్రాయిని చూస్తారు

రేపు కాంగ్రెసు అధ్యక్షుడు కృపలానీ వైస్రాయిని కలుసుకొని సంప్రదిస్తారు.

మే 1 వ తేదీ కాంగ్రెస్ వర్కింగుకమిటీ ఢిల్లీలో సమావేశమవుతుందని అధికారరీత్యా ప్రకటించారు.

సరిహద్దు రాజ్యాంగ సభలో బ్రిటిష్ కుట్రలు
ఉపసంఘానికి కొండజాతుల స్వాగతం

పెషావర్, ఏప్రిల్ 18

భారతదేశ స్వతంత్రానికి ఆటంకంగా తొలినుంచీ సరిహద్దు ప్రాంతాలను బ్రిటన్ ఉపయోగించుకోవాలని చూస్తున్నది. కాశ్మీరు వాయవ్య సరిహద్దులలో బ్రహ్మాండంగా సైనిక కీలకస్థానాలను ఏర్పరచుకొని సోవియట్ వ్యతిరేకంగా, భారత స్వతంత్రోద్యమానికి వ్యతిరేకంగా తమ సామ్రాజ్యవాద పేనావాహినిని నడపడానికి చూస్తున్నారు.

అందుకనే అక్కడున్న కొందరు కొండజాతి తొత్తులను లంచాలద్వారా కొనుక్కొని వారు భారతీయులలో చేరనీకుండా నాటకమాడుతున్నారు. పూర్వం నెహ్రూ, గఫార్‌ఖాన్‌లు ఈ కొండజాతి ప్రజలతో సంబంధం ఏర్పరచుకోవాలని వెళ్ళగా తమ తొత్తులైన కొండజాతివారు కొందరితో అల్లరి చేయించారు. అదంతా బ్రిటిష్ ఏజంట్ల కుట్రేనని తేలిపోయింది.

అంతలో బ్రిటిష్‌కుట్రలు ఆగలేదు. తిరిగి ఒక కొండజాతినాయకుల సమావేశం జరిపారు. అందులో సరిహద్దురాష్ట్ర గవర్నర్ స్వయంగా పాల్గొన్నాడు. వారు ఖైబర్‌కనుమ తమకు (అంటే యజమానులైన బ్రిటీషువారలకు) కావాలని, రాజ్యాంగ నిర్మాణసభ నియమించిన ఉపసంఘం తమ ప్రాంతాలకు రాకూడదని, వస్తే ప్రమాదమనికూడ బెదరిస్తూ తీర్మానించారు.

ఈతీర్మానాలు చేసినవారు కొండజాతి ప్రజలకు నిజమైన ప్రతినిధులుకారు. ఆ తీర్మానాలనుఖండిస్తూ కొందరుఅభ్యుదయ కాముకులయిన కొండజాతినాయకులు ప్రకటనలు కూడ చేశారు.

కొండజాతి నాయకుల ప్రకటన

ఈరోజు దింబెర్, కుబేలేల్, జాకాఖేల్ తెగల నాయకుల సంస్థ (జిర్గా) ప్రతినిధులు సరిహద్దురాష్ట్రప్రధాని డాక్టర్‌ఖాన్‌సాహెబ్‌ను కలుసుకున్నారు. అఫ్రిడీ తెగవారు రాజ్యాంగ నిర్మాణసభ ఉపసంఘాన్ని బహిష్కరిస్తారన్నమాట పచ్చి అబద్ధమని వీరు చెప్పారు.

రాజ్యాంగసభకమిటీకి స్వాగతమిస్తామని, సమానహోదాతో సంప్రతింపులు సాగించడానికి తాము సిద్ధంగా ఉన్నామని వారు తెలియజేశారు. కొందరు మాలికులు (నాయకులు) బ్రిటిష్ రాజకీయశాఖవద్ద డబ్బుతినుకొని తామే ప్రతినిధులమైనట్టు చెప్పుకుంటున్నారని వారు వివరించారు.

తమ భావాలను తాత్కాలిక ప్రభుత్వ విదేశాంగశాఖకు తెలియజేయ వలసిందని కూడ తెలిపారు.

బ్రిటిష్ డబ్బుతింటున్న మాలికులతో తాత్కాలిక ప్రభుత్వం సంప్రతించరాదని అన్నారు.

నేపాల్ సత్యాగ్రహం
అయిదుగురి అరెస్టు

బెనారెస్, ఏప్రిల్ 15

నేపాల్ సత్యాగ్రహం సాగుతున్నది. ఈరోజు అయిదుగురు బహిరంగసభల్లో ఉపన్యసించినతర్వాత భరత్‌నగర్‌లో వీరిని ప్రభుత్వం అరెస్టుచేసింది.

ఈ సత్యాగ్రహులు పౌరహక్కులు కావాలని, సాంఘిక, ఆర్థిక, విద్యాసంస్కరణలు జరగాలనీ కోరారు.

ప్రజల ఈ న్యాయమైన హక్కులు అంగీకరించబడేవరకు సత్యాగ్రహం సాగించాలని నేపాల్ కాంగ్రెస్ నిశ్చయించింది.

నరేంద్రుల కోర్కెలు
సంస్థాన ప్రతినిధులు వచ్చేవరకు రాజ్యాంగసభ చర్చించరాదు

సంస్థాన మహాసభ స్థాయిసంఘ చర్చలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16

సంస్థాన ప్రజా మహాసభ స్థాయిసంఘం సమావేశమైంది. వార్షిక మహాసభలో చర్చించవలసిన చిత్తుతీర్మానాలను చర్చించారు. డాక్టర్ పట్టాభిగారు అధ్యక్షత వహించారు. పండిత నెహ్రూ చర్చలలో పాల్గొన్నాడు.

అట్లీ ప్రకటనను, రాజ్యాంగకమిటీ నిర్ణయాలను, సంస్థానాల గ్రూపింగులనుగూర్చి చర్చించారు. జాగీర్దార్లను రద్దుపరచే విషయం, హైదరాబాదు కాశ్మీర్ మొదలైన సంస్థానాల పరిపాలనగూర్చి చర్చించారని తెలుస్తున్నది.

నరేంద్రమండలి అధ్యక్షుడు తమ ప్రధాన హక్కులను ముందు గుర్తిస్తే తర్వాత రాజ్యాంగసభలో చేరతామన్న అంశాన్ని వీరు చర్చించారు. కాని ఈ విషయం రాయబారకమిటీలు చర్చించవలసిన విషయం కాదనుకున్నారు. సంస్థాన ప్రజాప్రతినిధులు రాజ్యాంగసభలో ప్రవేశించిన తర్వాతచర్చించాలన్నారు. నరేంద్రమండలి కోరికలపైనిర్ణయం తీసుకోవలసిందే కాని, ఈరోజుగా ఏమీ నిర్ణయించ వీలులేదని స్థాయిసంఘం నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తున్నది.

మైనారిటీల రక్షణ
రవిశంకర శుక్లా ప్రకటన

వార్ధా, ఏప్రిల్ 16

మధ్యరాష్ట్రాల ప్రధాని రవిశంకరశుక్ల గారిలా బహిరంగసభలో ఉపన్యసించారు:

"మారాష్ట్రంలో మైనారిటీలు అనబడే వారందరికీ రక్షణ ఉంటుందని ప్రభుత్వ పక్షంగా నేను హామీఇస్తున్నాను.

"వచ్చేసంవత్సరం అధికారం స్వీకరించేందుకు సిద్ధపడాలి, ముస్లింలీగు, కమ్యూనిస్టులు, సోషలిస్టులు తమ సిద్ధాంతాలు మరచి, అంతవరకు పనిచెయ్యాలి. బ్రిటిష్‌వారు వెళ్ళిపోయింతర్వాత వారు తమ సిద్ధాంతాల ప్రచారానికి స్వతంత్రం ఉంటుంది. ప్రజా మంత్రివర్గాలను దుర్బలపరచక, బలపరిస్తే ఐక్య సంఘటన అధికారం లాక్కోవచ్చు."

సింధులో గ్రంథనిషేధం
జయప్రకాశ పుస్తకంప్రతులు స్వాధీన పరచుకొన్నారు

కరాచీ, ఏప్రిల్ 16

జయప్రకాశనారాయణ్ వ్రాసిన "స్వాతంత్ర్య యోధులందరకు" అనేపుస్తకంయొక్క ప్రతులన్నింటినీ సింధుప్రభుత్వం స్వాధీన పరచుకొంది.

ఈ పుస్తకం కిరాచీలో ముద్రించి, ప్రకటించబడింది.

రెల్లు దోచుతున్న జమీందారీ తొత్తులకు పోలీసుల తోడ్పాటు
గాజుల్లంక రైతు స్త్రీలను బలవంతంగా ఈడ్చి ఖైదు చేస్తున్నారు

(మా విలేఖరి)

బందరు, ఏప్రిల్ 16

ఈరోజు ఉదయం 10 గంటలకు జమీందారీతొత్తులు సోమయ్య, నరసయ్య జనాన్ని తీసికొని రైతుల యిళ్ళవద్ద పోగుపెట్టియున్న రెల్లుగడ్డిని బండ్లమీద తోలుకొని పోవుటకు వచ్చారు. రైతులు అటకాయించారు. డి. వై. యస్. పి, సర్కిల్ ఇన్‌స్పెక్టరు వద్దకువెళ్ళి తగువు తేలేవరకు అవసరమైతే మునసబుగారివద్ద మధ్యవర్తిగా రెల్లుగడ్డి ఉంచుతాము గాని జమీందారుతోలుకు పోవడానికి వీలు లేదని రైతులు చెప్పారు. ఆ ఉద్యోగస్థులిద్దరూ వస్తున్నాం పదమని చెప్పారు.

తర్వాతవారు రిజర్వుతో గ్రామంమీదపడ్డారు. స్త్రీలనుపురుషులనులాక్కొనిపోయారు ఇండ్లలో నున్న స్త్రీలను వాటేసుకొని అరుస్తున్నకొలదీ భుజాలమీదవేసుకొని ఈడ్చుకొని పోయారు. అన్నాలు తింటున్నవారిని గూడ యీడ్చుకొని పోయారు. రెల్లుదుబ్బులు వెంబడి, పొలాల వెంబడి తెగతిరుగు తున్నారు. మగాళ్ళు ఎక్కడ ఉన్నారో చెప్పకపోతే కాలుస్తాం, పొడుస్తాం అని సన్నీలు పెట్టిన తుపాకులతో బెదరిస్తున్నారు. ఈ విధంగా 80 మంది స్త్రీ పురుషులను ఒక సావిడిలో పెట్టారు.

"ఈ రెల్లు పొలం మాకు అక్కర్లేదు వాటికొరకు మేమురాము" అని వేలు ముద్రలువేస్తే వదిలిపెడతామని పై ఉద్యోగస్థులిద్దరు బెదిరిస్తున్నారు. "మేము పొలము వదిలిపెట్టము. ఈ రెండు యిండ్లవాళ్ళు (గోపయ్య, నర్సయ్య) మమ్మల్ని నానా అవస్థలు పెట్టుచున్నారు. గవర్నమెంటువారు గూడ జమీందారులో కలిసిపోయినారు. పొలము మాకు అవసరము. అదిలేనిదే మేము బ్రతికలేము. మీరుగూడ మమ్మల్ని ఏమి చేయదలచినారో చేయండి" అని స్త్రీలు పురుషులు గోలగోలగా అధికారులతో చెప్పుకొన్నారు. భూములలో సంబంధంలేని కొంతమంది చేతకూడ అనవసరంగా వేలు ముద్రలు వేయించుకున్నారు. పోలీసులు పనకా మర్పయ్య, పనకా గురవయ్య మొదలగువారి యిళ్ళతలుపులు పగలగొట్టారు. ద్రోహి నరసయ్య దగ్గరవుండి అరెస్టులు జేయిస్తున్నారు.

గ్రామ ప్రజలను జైల్లోపెట్టించి 10 వేల రూపాయల విలువగల గ్రామప్రజల రెల్లును కోసి అమ్ముకొని బాగుపడదామని ద్రోహులు నరసయ్య, సోమయ్య, చంద్రమౌళి (జమీందారు బంధువు) దగ్గరవుండి ఈ దౌర్జన్యాలు చేయిస్తున్నారు.

ఐదుగ్గురు అక్కడనే ఉన్నాయి. అరెస్టులో ఉన్నవాళ్ళ విషయం యింకా తేలలేదు. మందువేసవిలో కూడ విప్పు లేకుండా చేసి మాడుస్తున్నారు.

కలకత్తా కార్పొరేషన్ పనివారి అసమ్మతి
ఒకరోజు సమ్మె నిర్ణయం

కలకత్తా, ఏప్రిల్ 16

కార్పొరేషన్ పనివారిని దుండగీళ్ళు హింసించడమేగాక, సాయుధపోలీసులు కూడా హింసిస్తున్నారని తెలుపుతూ అసమ్మతిగా 17 వ తేదీన కలకత్తా కార్పొరేషన్ కార్మికులు పనులలోకి పోకూడదని తీర్మానించుకొన్నారు.

కల్లోలాలలో రౌడీలు ఒక కార్మికుడిని చంపారు. మరొకడిని గాయపరిచారు.

కార్పొరేషన్ పనివారికి రక్షణ యివ్వకపోతే పనులు కట్టిపెట్టవలసి వుంటుందని ఒక తీర్మానం ద్వారా అధికారులను హెచ్చరించారు.

బొంబాయి ట్రాం సమ్మె ముగిసింది
కాంగ్రెసుప్రభుత్వం సమ్మెను అణచగలిగింది

బొంబాయి, ఏప్రిల్ 16

బొంబాయి ఎలక్ట్రిక్‌సప్లయిఅండ్ ట్రాన్స్‌పోర్టు కంపెనీ సమ్మె ముగించబడింది. రేపు కార్మికులు పనులలోకి చేరుతారు.

సమ్మె మార్చి 24 న ప్రారంభమైంది. సమ్మె ప్రారంభమైననాటినుండీ బొంబాయి కార్మికమంత్రి గుల్జారీలాల్‌నందా సమ్మెను విధ్వంసం చేయడానికై తీవ్రకృషి ప్రారంభించారు. ఇంగ్లీషు కంపెనీ యజమానులకు మద్దతు తానుగా ఇవ్వడంగాక, నగరంలోని పెట్టుబడిదార్లందరిమా తోడుతెచ్చుకొన్నారు. కాని, కార్మికులు బహు పట్టుదలగా నిలబడ్డారు. కార్మిక యూనియన్ నాయకులు (కాంగ్రెసువాదుల చేతిలో వుండి). ఒకరి తర్వాత వొకరు కార్మికులలో నిరుత్సాహం కలిగించి సమ్మె విప్పడానికి ప్రయత్నించారు. కార్మికులు ప్రతిఘటించారు. యూనియన్ అధ్యక్షుడు రెండురోజుల క్రితం రాజీనామా ఇచ్చాడు. కాని, ఎప్పుడైతేనేమి సమ్మె విచ్ఛిన్నమైంది.

ఉపాధ్యాయులచేత రేషన్‌కార్డులవ్రాత
చేయించవద్దని ప్రభుత్వపుఆజ్ఞ

మద్రాసు, ఏప్రిల్ 16

ఉపాధ్యాయులకు రేషన్‌కార్డుల వ్రాతపని వొప్పచెప్పవద్దని మద్రాస్ ప్రభుత్వం ఆజ్ఞలు జారీచేసింది.

గుర్రపు పందాలు రద్దుచేయుడం అబద్ధం

మద్రాసు, ఏప్రిల్ 15

గుర్రపు పందాలను మద్రాసు ప్రభుత్వం పూర్తిగా రద్దు చేయలేదు. శాసనసభలో అటువంటి బిల్లు ప్రవేశపెట్టలేదని తెలుస్తుంది. పందెపు సొమ్ముమీద ప్రస్తుతమున్న రూపాయకు అణాన్ను పెంచుతారట.

ఇండొనీషియా ప్రతినిధులు
గుంటూరుజిల్లా పర్యటనం

గుంటూరు, ఏప్రిల్ 16

ఏప్రియల్ 19 వ తేదీ ఉదయం 8 గంటలకు తెనాలిసభలోనూ, సాయంత్రం 5 గంటలకు గుంటూరు సభలోనూ, రాత్రి 8 గంటలకు వల్లూరుపాలెంలో జరిగే జిల్లా యువజన మహాసభలోనూ ఉపన్యసిస్తారు. వీరిని ఆహ్వానించడానికి పెద్దయెత్తున ప్రముఖులతో అన్నిచోట్ల ఆహ్వానసంఘాలు ఏర్పడ్డాయి.

ప్రజాశక్తి

1947 ఏప్రిల్ 18 : శుక్రవారం

కాంగ్రెసులో అంతఃకలహాలు ప్రజల కర్తవ్యం

సంవత్సరానికి ముందు కమ్యూనిస్టుల పరంలో అల్లరిచేయించడం, రౌడీఇజాన్ని ప్రోత్సహించడం, ఆంధ్ర కాంగ్రెసు నాయకులు పనిగా పెట్టుకున్నారు. ఎన్నికల సమయంలో రైతాంగాన్ని దోచుకుంటున్న జమీందారులు, ప్రజలను పీడించుతున్న దొంగ వ్యాపారులు కాంగ్రెసు నాయకులకు దన్ను వీరిపిగా యిచ్చారు. కాంగ్రెసు ముసుగు వేసికొని తమ స్వార్థానికి అడ్డుతగులుతున్న కమ్యూనిస్టులపై దుష్ప్రచారం చేశారు.

గ్రూపులు - ముఠాలు

ఎన్నికల అనంతరం కాంగ్రెసు నాయకులలో కదవులాటకు వేట ప్రారంభమైంది. మంత్రివర్గ నిర్మాణం విషయంలో అదివరకే ...

... గ్రూపుకు లోకగా ప్రోషలిస్టుగ్రూపు తయారయింది. వీరు తమకు సోషలిజం కావాలని చెప్పుకోవడమేగాని గత ఏడాదిలో జరిగిన ప్రజాపోరాటాలలో పీరుపాల్గొనలేదు. కపీనం బలవంతరనైవారేదు.

రంగాగ్రూపులోని యువకులు సోషలిస్టు పార్టీలోని యువకులు మొదట్లో యువజన కాంగ్రెసులో రగడా ప్రారంభమయింది. అది అల్లూరి సత్యనారాయణ వగైరా సోషలిస్టుల ప్రాబల్యంలో వుండని, రంగాగ్రూపుకు చెందిన భూపతి వగైరాలు పోటీ యువజన కాంగ్రెసు పెట్టారు.

ప్రకాశం పతనం

ప్రకాశంమంత్రివర్గం ప్రజలకు కాంగ్రెస్ చేసిన వాగ్దానాలను నేటిపి నెరవేర్చలేదు. దొంగవ్యాపారులకు, జమీందారులకు లొంగిపోయారు. రైతులు - కార్మికులపై పోలీసు జులుంచేసిన దుండగాలను సమర్థించారు. ప్రజాసామాన్యానికి దూరమయ్యారు.

వ్యతిరేకముఖా పీ ది ఏ అరికట్టడానికి ఏమాత్రం ప్రయత్నించలేదు. ప్రజలయిబ్బందులను తీర్చడానికి ప్రయత్నించలేదు. ప్రకాశం మంత్రివర్గపు అవకాశవాదాలను విని మోగించుకొన్నారు. ప్రకాశంమంత్రివర్గాన్ని కూల్చేసి కొత్తమంత్రివర్గం వచ్చింది.

దీనివల్ల ప్రజలస్థితిలో వచ్చిన మార్పేమీ లేదు. కాని కాంగ్రెసులోని తగవులుమాత్రం మరింత తీవ్రమయ్యాయి. ప్రకాశంగారు బహిరంగసభల్లో, కాంగ్రెసు హైకమాండును, ప్రతిపక్షాలను దుమ్మెత్తిపోస్తున్నారు. పట్టాభిగారి ప్రముఖులలో ముఖ్యంగా ఆప్తులైనవారిలో ప్రకాశంమీదల దురభిమానం వుండి, ఆయన ప్రజలకేసి నష్టం కలిగించినా తమవారి ప్రభుత్వంలోయుండే అనే ఉత్సాహం వారికుంది.

జై ప్రకాశ్ సందారం

ఇంతలో సోషలిస్టుగ్రూపు ఆంధ్రదేశంలో జైప్రకాశ్ సందారం ఏర్పాటుచేసింది. ...

పట్టాభిగ్రూపు కాంగ్రెసువారు పాయపడ్డారు.

కాని రంగాగ్రూపుకు యిది గిట్టలేదు. కాంగ్రెసు సంఘాలు, సోషలిస్టుపార్టీ విధిని చందాలు యివ్వరాదని హుకుం జారీచేయించారు. ఈ విషయమై రాష్ట్ర కాంగ్రెసు కార్యదర్శి ఓబులరెడ్డిగారు పత్రికా ప్రకటన కూడ చేశారు.

ఇంతేకాదు. జైప్రకాశ్ సందారంవల్ల సోషలిస్టులకు పలుకుబడి వస్తుందేమోనని రంగాగ్రూపు భయం. అందుచేత వారు సార్వర్తుల్లాకు సహాయకార్యదర్శి జోగేశ్వర సందారం ఏర్పాటుచేశారు. నేటికి కిలోప్రతిష్ఠకు బెజవాడకు సార్వర్తుల్లాకు నాయకులను ప్రత్యేకంగా రప్పించారు.

... సాయంత్రం 6 గంటలకు ప్రకాశం పంతులుగారితోనే సభ ప్రారంభమయింది.

ఉపన్యాసారంభంలోనే పట్టాభి గ్రూపుకు చెందిన ఈశ్వర్ల వెంకటేశ్వర్లు సోషలిస్టుల గురించే మాట్లాడాలని, ఇతర విషయాలు చెప్పరాదని ప్రకాశాన్ని హెచ్చరించారు. ప్రకాశంగారు మాట్లాడుతూంటే పారెన్సు కంట్రాక్టుల గురించి, పర్మిట్ల దొంగవ్యాపారాన్ని గురించి ప్రశ్నలు రాసాగాయి. ప్రకాశంగారి హయాములో ఉద్యోగాలు బ్రాహ్మణుల కెందరిచ్చారు, ఇతరుల కెందరికి యిచ్చారని ప్రశ్నించారు. వీనిలో వేటికీ ప్రకాశంగారు సమాధానం చెప్పలేదు.

లాఠీ చార్జీలు

వ్యతిరేకులు సమాధానాలు కోరుతూ కేకలు వేసేవారు. రిజర్వు పోలీసులు లాఠీ చార్జీలు చేసేవారు. ఈ విధంగా 3, 4 సార్లు లాఠీచార్జీలుచేసి పోలీసులు ప్రజలను దట్టం చెదరగొట్టారు. ప్రకాశంపంతులుగారు కవాంనైన అయినాసరే తమసభ జరుపుతామని మొండిపట్టుపట్టారు. మంత్రిగా వుండగా తమకు సహాయం చేసినందుకు పోలీసులను పొగిడారు. సభను సాగించడానికి తోడ్పడుతున్నందుకు అప్పుడు కీర్తించారు.

"గాంధీ శిష్యుణ్ణి అని చెప్పుకుంటావు, ఈ లాఠీచార్జీలతో మీటింగు జరుపుకుంటున్నావే" అని కొందరు ఆక్షేపించారు. దానికిసమాధానంగా ప్రకాశంగారు తాను అహింసావాదినికానని చెప్పుకొన్నారు. ఇకే గాంధీపేరు అమ్ముకొని బ్రతుకుతున్నారని వ్యతిరేకులు కేకలు వేశారు. "పోనుకు పొగుడు తున్నారు. అజాద్‌హిండ్‌పోలీ వారికి ఎంతమందికి ఉద్యోగాలిచ్చారు" అని అడిగారు. ఈవిధంగా ప్రకాశంగారి సభ ముగిసింది.

సభ తరువాత వీధుల్లో అనేకచోట్ల రెండు పక్షాలవారూ పుర్రలు పట్టారట. లాఠీచార్జీల రోమ్ముమధ్యలోనూ అనేకమందికి దెబ్బలు తగిలాయని తెలుస్తుంది. ...

సబ్ యిన్ స్పెక్టరు జబర్దస్తీ

తిరువూరు, ఏప్రిల్ 10

7—4—47 తేదీ పగలు 12 గంటలకు తిరువూరు సబిన్ స్పెక్టరు ఎరుకోపాడు సాలీల చెరుకు మార్కండేయులుగారి యిల్లు అధికార పుత్రవ్యుడుగాని గ్రామమునసబు కరణాలుగాని మధ్యవర్తులుగాని లేకుండా సోదా చేశారు. సోదాకు సబిన్ స్పెక్టరు, హెడ్ నెం 178, (యిద్దరు కానిస్టేబిళ్ళతో వచ్చారు.) సబ్ యిన్ స్పెక్టరు బేత్రముతో పైప తుండువేసుకొని వచ్చారు. ఎవరూ లేకుండా సోదాచేయటము అన్యాయమని మార్కండేయులుగారు అవమ్మతి తెలిపితే యిన్ స్పెక్టరు దౌర్జన్యం చేసి దుర్భాషలాడారు. యింటిలోని మాలు, పాత్ర సామాను, పెట్టెలేదా, చెల్లాచెదురుగా పారేశారు. ఏమి దొరకలేదు. నూలు రేషనుకార్డులమీద చెక్కుచేసినవల్లు యిన్ని యివ్వ మాత్రం వేసి వెళ్ళారు.

గ్రామోద్యోగులు, ఇతర పెద్దమనుష్యులు యెవ్వరు లేకుండా పోలీసులే సదానరి ఇండ్లలో జొరబడటం, ఇదేమన్యాయమని అడిగితే దుర్భాషలాడడం సహించరానిది. పై అధికార్లు యీ విషయమై విచారించి సబ్ యిన్ స్పెక్టరు, హెడ్ కానిస్టేబుల్ పై తగుచర్య తీసుకోవలయునని వి. శ్రీరంగారావుగారు వ్రాస్తున్నారు.

కన్నడ రైతు నాయకుల అరెస్టు

హుబ్లీ, ఏప్రిల్ 14

144 వ సెక్షన్ ఉల్లంఘించారనే సాకుతో కర్ణాట రైతుసంఘ కార్యకర్తలైన బి. ఎన్. ధర్వాడ్‌కర్, మర్దుమ్ మకాన్‌దార్, మార్ అలం, రాజేసాబ్, హుస్సేన్, పోహారాలను నేడు కార్వార్ పోలీసులు అరెస్టు చేశారు.

స్వాతంత్ర్యంకోసం పోరాడటం మానివేసి, బ్రిటిష్ ప్రభుత్వంతో రాజీబేరాలకు దిగిందో అపుడే కాంగ్రెసు నాయకత్వంలో పదవీ వ్యామోహం, హెచ్చుసాగింది. త్యాగం స్థానాన్ని స్వార్థం ఆక్రమించింది. నాయకులు గ్రూపులుగాచీలి, కాంగ్రెసులో పెత్తనం కోసం, మంత్రివర్గంలో స్థానాలకోసం కీచులాట సాగారు.

ఇవి రాజకీయ విభేదాలవల్ల వచ్చిన చీలికలు కావు. ఇందులో ఏ గ్రూపూ ప్రజల తరపున నిలబడిపోరాడటంలేదు. రైతులపై, కార్మికులపై సాగుతున్న దౌర్జన్యాలను ఏవరూ నిరసించలేదు. పూర్వం వీరంతా కలసి కమ్యూనిస్టుల సరలను అల్లరి చేయడానికి ప్రయత్నించేవారు. ఇవుడు ఒండొరుల సభలను అల్లరి చేసుకుంటున్నారు.

మంత్రిగావుండగా ప్రకాశంగారు కార్మిక, రైతు ఉద్యమాలను అణచడానికి పోలీసులను ప్రయోగించారు. ఇపుడు తమ ప్రతిపక్షులైన కాంగ్రెసువాదులపైనే లాఠీచార్జీలు చేయించుతున్నారు. వీరి గుద్దులాట ఎంతదూరం పోయిందంటే పోలీసుమద్దతుతోనేగాని, వీరు తమ సభలను జరుపుకోలేకపోతున్నారు.

ప్రజల కర్తవ్యం

కాంగ్రెసువాదులు, ప్రజలు కాంగ్రెసు నాయకులు అనుసరించుతున్న రాజీ బేరాలవల్ల జరుగుతున్న ప్రమాదాన్ని గమనించాలని కోరుతున్నాము. జమీందారులకు, దొంగవ్యాపారులకు, లంచగొండులైన ఉద్యోగులకు కాంగ్రెసు నాయకులు లొంగిపోతున్నారు. ప్రజలకు దూరమవుతున్నారు. తమలో తాము కీచులాడుతూ బ్రిటిష్ సామ్రాజ్యవాదులకు లోకువ అవుతున్నారు.

ఈరాజీవిధానాన్ని రుదమట్టించి, కాంగ్రెస్ ప్రతిష్ఠను కాపాడవలసినదావ్యత ప్రజలపైనా, కాంగ్రెసువాదులపైనా వుంది. బ్రిటిషు సామ్రాజ్యవాదులతో అంతిమ పోరాటానికి దేశభక్తులందరూ కలసిరావాలి. అప్పుడే దేశద్రోహకరమైన యీ అంతఃకలహాలన్నీ పోతాయి.

ఆంధ్ర కాంగ్రెసు వాదులు 90 లక్షల తెలంగాణ సోదరులపైన బ్రిటీషు ప్రభుత్వ కొత్త నైజాంనవాబు సాగించుతున్న దుండగాలను గమనించాలని కోరుతాము. మనలో మనం కీచులాటలు మాని 8 కోట్ల ఆంధ్రులం బ్రిటిష ప్రభుత్వంతోపాటు నైజాం నిరంకుశత్వాన్ని కూడమట్టి చరా... స్థాపించుకొని స్వతంత్ర భారత యూనియన్‌లో భాగస్వాములుగా వుండటానికి ...

రైతుల కాల్పించిన జమీందారును వారి తొత్తులను అరెస్టు చేయాలి

లంక గ్రామాల ప్రముఖుల సంయుక్త ప్రకటన

అముదాలలంక, ఏప్రిల్ 18

లంకల యాక్షన్ కమిటీ ప్రెసిడెంటు కొల్లి శేషయ్యగారు, కృష్ణలంకల యాక్షన్ కమిటీ కార్యదర్శి మండవ వెంకటవరదయ్యగారు, (అముదాలలంక గ్రామ కాంగ్రెస్ కమిటీ) కిసాన్ కాంగ్రెస్ అగ్రనేతలు మండవ వెంకటవరదయ్యగార్లు ఇలా వ్రాస్తున్నారు:

గాజుల్లంకలో అనాదిమంది రైతుల హక్కు భుక్తములలోనుండి రైతులే సాగుచేసికొనుచున్నటువంటి భూమిమంచి రైతులను తొలగించి రైతులలో రైతులకు తగాయిదాలు పెట్టి భూమిని తన స్వాధీనం చేసికొనవలెనని జమీందారు ప్రయత్నించినారు. దానిని రైతులంతా ఏకీభవించి ప్రతిఘటించి తమ హక్కులను కాపాడుకొనుచున్నారు. తన రౌడీలను ఉపయోగించి భూమిని ఆక్రమించుకొనవలెనని ప్రయత్నించి 500 మందిని లారీలతో దింపి తన తొత్తులైన చిరుమామిళ్ళ చంద్రమౌళి ఇంట్లో కొల్లూరులో మకాం పెట్టించినాడు. ఆ విషయం తెలిసి రైతులు గుంటూరు జిల్లా కలెక్టరుకు టెలిగ్రాం ఇస్తే చంద్రమౌళి ఇంటివద్దనున్న 83 గ్గురు రౌడీలను అరెస్టుచేసి జామీనుమీద విడిచిపెట్టి కేసు పెట్టకుండా వదలి జమీందారీ రౌడీలకు స్వేచ్ఛ నిచ్చినారు. తన ఈ ఎత్తుగడలు వివలమగుట చూచి జమీందారు లంచగొండి ఉద్యోగుల అసరాతో 145 సెక్షన్ తెచ్చి రిజర్వుపోలీసును కాపలాపెట్టి రైతులను భూమిలోకి రాకుండా చేసినాడు. రైతులను దెబ్బతీయవలెనని ఉద్దేశంతో దొంగకేసులను సృష్టించి రైతులను అరెస్టు చేయించినాడు. తరువాత రైతులు మద్రాసువెళ్ళి, మంత్రులతో తమ కష్టాలనుగురించి మొరపెట్టుకున్నారు. అప్పుడు రివెన్యూ పార్లమెంటరీ కార్యదర్శిగారైన త్రివ్వేది లింగరాజుగారిని విచారణకు పంపినారు. శ్రీ లింగరాజుగారు 28-10-46 తేదీన వచ్చి విచారణచేసి వెళ్ళినారు. బెజవాడలో 30-10-46 న లింగరాజుగారి ఎదట రాజీలో ఎస్టేటు దివాను 500 ఎకరాల భూమిని రైతులకు వదలడానికి అంగీకరించినాడంటే, దానిలోనే ఎస్టేటువారికి ఏ విధమైన హక్కులూ భూమిలో లేవని రుజువగుచున్నది. సుమారు 8 మాసములనుండి రైతులు ఏకకంఠముతో లంచగొండి ఉద్యోగుల, జమీందారీ ముఠా కుట్రలను ఎదుర్కొనుచు తమ హక్కులను కాపాడుకొనుచున్నారు. తరువాత 10-4-47 న తమ ఆస్తి అయినటువంటి రెల్లుగడ్డిని రైతులు తెచ్చుకొనుటకు వెళ్ళితే రిజర్వు పోలీసులు అమాయిక రైతులను అటకాయించి కాల్చినారు. దానిమీద వెంటనే 40 సంవత్సరముల స్త్రీ, ఒక యువకుడు వెంటనే మరణించినారు. తరువాత 4 గురు పురుషులు హాస్పిటలులో మరణించినారు. ఐదువుల ఇంటికి మాడవచ్చిన అచ్చింపాలెం యువకునికికూడా ప్రమాదమైన గాయాలు తగిలాయి. మరికొంతమందికి ప్రమాదమైన గాయాలు తగిలి హాస్పిటలులో వున్నారని తెలియవచ్చింది. కృష్ణాజిల్లా కలెక్టరు, సూపర్నెంటు, గుంటూరుజిల్లా సూపర్నెంటు డిప్యుటీ సూపర్నెంటు వెంటనే విచారణకు వచ్చినారని తెలిసినది. గాజుల్లంక రైతులనేకులను అరెస్టుచేసినారు. వీరుజిల్లాకాంగ్రెస్ పట్నుయితూ, కమక వెంటనే కాంగ్రెసు సంఘాలు, కిసాన్ కాంగ్రెస్, ఇతర ప్రజాసంఘాలు న్యాయమైన గాజుల్లంక రైతుల హక్కులకొరకు గ్రామగ్రామాన మీటింగులు పెట్టి గాజుల్లంక రైతులకు అండగా వున్నామనియు, జమీందారు కుట్రలు సాగవనియు, కాంగ్రెసు ప్రభుత్వం ఈ క్రింది కోర్కెలు నెరవేర్చేలా ఆందోళన చేయాలని, ఆర్థిక సహాయం చేయాలని కోరుచున్నాము. ప్రభుత్వం వెంటనే ఈ క్రింది లంక రైతుల న్యాయమైన కోర్కెలు నెరవేర్చాలి.

1. అనధికార విచారణ సంఘాన్ని ఏర్పాటుచేసి విచారణ జరిపించి కాల్పులకు కారకులైన ఉద్యోగులను శిక్షించాలి.

2. కాల్పులలో మరణించిన, గాయపడిన వారి కుటుంబాలకు నష్టపరిహారం ఇవ్వాలి.

3. గాజుల్లంక, ఇతర లంకలనుండి రిజర్వుపోలీసులను వెంటనే ఉపసంహరించు...

లంక రైతులపైనున్న కేసులన్నీ ఎత్తివేసుకోవాలి.

4. రైతుల న్యాయమైన హక్కులను భగ్నపరుస్తూ ప్రజాశాంతికి వ్యతిరేకంగా నడుస్తూ ప్రభుత్వాన్నే ధిక్కరిస్తున్న జమీందారు, వారి తొత్తులందరిని కాంగ్రెస్ చట్టంక్రింద అరెస్టుచేసి రైతుల హక్కులను కాపాడాలి.

5. ఎట్టి నష్టపరిహారం లేకుండా జమీందారీ విధానాన్ని రద్దుచేస్తూ పండించేవారికే భూమిపై హక్కు అనే సూత్రాన్ని అమలు జరుపవలెనని కోరుచున్నాము.

పెనాల్టీని రద్దుచేసి పట్టాలు యివ్వాలి

అమ్మనబ్రోలు, ఏప్రిల్ 12

ఒంగోలు తాలూకా కనువర్తి కివారు కుక్కలోదిపాలెం గ్రామంలో గత 30 సంవత్సరాలనుండి దాదాపు 30 ఎకరాల బంజరు భూమిని, 40 మంది రైతులు ఆక్రమించుకొని, బంగపోతద్వారా రాగి మొదలగు పంటలు పండించుకొంటున్నారు. గత సంవత్సరం రైతుల ఆక్రమణలోనున్న భూమిని పోరెమ్బోక్రింద తీసుకోవడానికి ప్రభుత్వం ప్రయత్నం చేసింది. ఈ విషయం కాంగ్రెస్ ప్రభుత్వానికి చెప్పుకోగా, ఆ ప్రయత్నం అపివేసినారు. ఈ సంవత్సరం ఆ భూమిమీద పెనాల్టీ వేసినారు. దానిని రద్దుచేయమని 9-4-47 న జరిగిన జమాబందిలో కలెక్టరుకు చెప్పుకోగా, పారెస్టు డిపార్టుమెంటువారు దానిని వదులుతున్నట్టుగా తెలియపరచనందువ పెనాల్టీని రద్దుచేయడానికి వీలులేదని చెప్పినారు.

వివిధ ప్లాటులుగా వున్నటువంటి ఆ 30 ఎకరాల భూమి పొరెన్సుకుగూడా వుపయోగించదు. ఆ భూమిని ప్రభుత్వం తీసికొంటే అక్కడిమంది రైతులు యింకొకప్రాంతానికి వలసపోవలని వస్తుంది. కాబట్టి ప్రభుత్వం పై భూములకు పెనాల్టీని రద్దుచేసి, రైతులకు శాశ్వతపట్టాలు యిప్పించాలని వి. గరటయ్యగారు వ్రాస్తున్నారు.

జమీందారీ రైతుసభ

ఏలూరు, ఏప్రిల్ 10

ఏలూరుతాలూకా మంచిరాజువారి నాగులపల్లి గ్రామంలో 6-4-47వ తారీఖున జమీందారీ యినాందారీ రైతుమహాసభ జరిగినది. తూంపాటి తాతయ్యగారు అధ్యక్షత వహించారు. తాలూకా రైతుసంఘ కార్యదర్శి కత్నేని పెదకాశీగారు, ప్రస్తుతం జమీందారీ రైతులకష్టాల గురించి దాన్యందరలను గురించి కాంగ్రెసువాదుల ఎన్నికల వాగ్దానాల గూర్చి విపులంగా ఉపన్యసించారు.

జమీందారీ విధానం ఎట్టి నష్టపరిహారం లేకుండా రద్దుచేయాలని ప్రకాశంఏడదట్టం క్రింద విర్పాటుచేయబడిన ప్రజాసేవకులన్నా, రైతునాయకులను వెంటనే వదలిపెట్టాలని దాన్యందరలు పవరించి రైతుకు జీవితావసర వస్తువులను కంట్రోలురేటుకు అందచేయాలని సభలో తీర్మానించారు.

తెలంగాణా గాజుల్లంక వగైరా రైతుల పోరాటాలను బలపరిచారు.

పూరీపిర్దయంటటం, కొయదార్లదట్టం చేసి వెంటనే అదనలోకి తేవాలని ప్రభుత్వాన్ని కోరారు.

8 వ కృష్ణాజిల్లా రైతు మహాసభ వాయిదా పడింది

కృష్ణాజిల్లా రైతుసంఘ ప్రధానకార్యదర్శి రామినేని విశ్వయ్యగారిలా ప్రకటిస్తున్నారు: జిల్లా రైతుమహాసభ ఈనెల 29, 30 తేదీలలో తిరువూరు తాలూకా కంభంపాడులో జరుగునని లోగడ ప్రకటించబడినది. కాని ఆ సభ కొన్ని ప్రత్యేక పరిస్థితుల కారణంగా వాయిదా వేయవలసివచ్చింది. తిరువూరు తాలూకామహాసభ మాత్రమే 29, 30 తేదీ ...

చీరాల కార్మికుల ఆహార దుస్థితి

చీరాల, ఏప్రిల్ 14

చీరాల ఐ. యల్. టి. డి. కంపెనీ వర్కర్సుయూనియన్ ప్రెసిడెంటు కామ్రేడ్ యల్. నారాయణ క్రింది ప్రకటన చేస్తున్నారు.

చీరాల పేరాలలో అధికారయుతమైన షాపులు అనుటలో ఉన్నా, రేషనింగు షాపుల్లో సరిపడే బియ్యం లేవు. వారానికి సరిపడేబియ్యం ప్రజలకు ఒకేసారి యివ్వడం లేదు. ఈవారంలో రెండురోజులకుమాత్రమే బియ్యం ఇచ్చారు. ఆ బియ్యం అయినా దొరకకనే భయంచేత ప్రజలంతా అడ్డాగోడ్డీ షాపులవద్ద గుమిగూడి నెట్టుకోవటం జరుగుతున్నది. ప్రజల్లోఉన్న యీ అన్నార్తతను అవకాశంగా తీసుకొని షాపుకార్లు బియ్యంరేటును హెచ్చించి అమ్మటం, కుట్టిగట్టిన బియ్యాన్ని చలామణి చేయటం సాగిస్తున్నారు. కరువుకాలిన ప్రజలు బియ్యము రకాన్ని, ధరను, ఆలోచించే స్థితిలోలేరు.

కార్మికులస్థితి మరీ దుర్భరంగాఉంది. వారికి వరుసగాయిచ్చే 4 అవున్సులగింజలు విలువలేదు. రేషన్‌బియ్యం వారంలో వాళ్ళరోజులకు మాత్రమే సరిపోతుంది. ఇదివరలో రహస్యంగా (కాని అందరికీ తెలిసినవిషయమే) షాపుల్లో బ్లాక్‌మార్కెట్టు రేటుకు అమ్మిన బియ్యం యిప్పుడు అందటంలేదు. కార్మికులు వంటిపూట తిండితో గడుపవలసివస్తోంది. కొంతమంది చిలగడదుంపలు, చింతపిక్కలు, కందగడ్డలు మొదలైనవి తిని ప్యాక్టరీలో పనిచేయలేక పోతున్నారు. పనిసమయంలో కళ్ళు తిరగడం, నీరసంతో బాధపడటం, సొమ్మసిల్లటం జరుగుతోంది.

ఈ ఆకలిబాధ భరించలేక కార్మికులంతా 12వ తేదీన ఐ. యల్. టి. డి. కంపెనీ యజమానికి బాధను తెలియజేసి, అకలిమంటలతో పనిసాగించలేమని చెప్పారు. జిల్లాకలెక్టరుకు ఈ విషయం వ్రాశామని యజమాని చెప్పి అప్పటికి కార్మికులను శాంతపరచాడు.

అకలిమంటలను ఎదుర్కోలేక పిల్ల ...

(1) రేషనుషాపులకు సరిపడే బియ్యాన్ని వెంటనే సప్లయిచేయాలి.

(2) వారానికి ఒకసారే ప్రజలకు, ముఖ్యంగా కార్మికులకు సప్లై రేషన్‌బియ్యాన్ని యివ్వాలి.

(3) కార్మికులకు 4 అవున్సుల అదనపురేషన్ విడిగా యివ్వాలి.

(4) ఇదివరలో లాగే మ్యానేజ్‌మెంటు కంట్రోలు చేయబడిన కందులు, సెనగలు, మినుములు వగైరా ఫ్యాక్టరీ యజమానులు తెప్పించి కార్మికులకు యివ్వాలి.

(5) ఫ్యాక్టరీలో నడుపబడుతున్న "టీ" క్యాంటీన్‌లో కార్మికులందరుకూ సరిపడు పట్టు తినుబండారాలను ఇంకా చౌకధరలకు అందించే ఏర్పాట్లు చేయాలి.

(6) ఇప్పుడిచ్చే కరవుభత్యం వెంటనే నెలకు రు 25-0-0 లకు పెంచాలి.

(7) కార్మికులుచేసే ఓవర్‌టయము పనికి రెండు రెట్లు జీతం యివ్వాలి. ఒక రోజు చేయించిన ఓవర్‌టయం పనికి రెండవరోజు అంతకాలం పనికి సెలవు ఇచ్చేపద్ధతిరావాలి.

(8) ఆహార కమిటీలో కార్మికుల ప్రాతినిధ్యం వుండాలి.

(9) రేషనింగు షాపుల్లోను, రేషనింగు ఆఫీసుల్లోను, కార్మికులపట్ల చూపించే అనాదరణ, అడేదుర్భాషలూ మానాలి.

నందిగామ తాలూకా కూలీప్రతినిధులసభ

ఏప్రిల్ 19 వ చందాపురంలో ...

దొంగధాన్యం బళ్లకు మొఖాసాదార్ల రక్షణ

కృష్ణాజిల్లా మెట్ట ప్రాంతాలలో ధాన్యం కొరత

గన్నవరం, ఏప్రిల్ 15

గన్నవరంతాలూకా రైతుసంఘ సహాయ కార్యదర్శి శాస్త్రి రాఘవయ్యగారిలా వ్రాస్తున్నారు:

ఈ ప్రాంతం రేషన్ డిపోలకు సకాలంలో బియ్యం రావడంలేదు. అప్పుడప్పుడూ ఎర్రబియ్యం చాలీచాలకుండా వస్తున్నవి. తెల్లబియ్యం దొంగమార్కెటులో రూపాయకు 3 సేర్లు చొప్పున అమ్ముతున్నారు. గన్నవరం సమీపంలోవున్న గొల్లనపల్లి, మారంపల్లి గ్రామాలలో రేషన్ డిపోలలో బియ్యం దొరక్క, దొంగమార్కెటులో కొనలేక పేద చేనేతపారిశ్రామికులు, కొందరు వ్యవసాయకూలీలు వస్తుబంటున్నారు.

ఇటువంటి కరువుప్రాంతం గుండా వేల కొలది బస్తాల ధాన్యం దొంగవ్యాపారానికి కొంతమంది దళారీలద్వారా పోవుచున్నది. 12-4-47 వ సూరంపల్లి గ్రామంలో పేద ప్రజలు దొంగ వ్యాపారానికి పోవుచున్న 27 బండ్ల ధాన్యం (270 బస్తాలు) ఆపు చేశారు. కాని దళారీ వ్యాపారులు ఆ గ్రామ మొఖాసాదార్ల సహాయంతో దౌర్జన్యంగా బండ్లను తోలుకొనిపోయినారు. దళారీలకు సహాయపడ్డ మొఖాసాదార్లలో గ్రామ ఆహార కమిటీ మెంబరుగారుకూడ వున్నారు. ఒకప్రక్క పేదప్రజాసామాన్యం తిండిలేక చస్తూంటే ఆ ప్రదేశంద్వారానే దొంగవ్యాపారం సాగటం అతి విషాదకరమైన విషయం. కాబట్టి ప్రభుత్వం వెంటనే దొంగవ్యాపారాన్ని అరికట్టి డిపోలకు బియ్యం సప్లయి చేసి పేద ప్రజాసామాన్యాన్ని కాపాడవలసినదిగా కోరుచున్నాను.

మాగ్రామంలో నానాటికీ బియ్యం దొరకని పరిస్థితి యేర్పడినది. 15 రోజులనుండి రేషను షాపులకు సప్లయి బొత్తిగాలేదు. ఈ పదిహేను రోజులకు గాను యేరెండు, మూడురోజులో బియ్యంవేసినారు. అవైనా పట్టిగడ్డలతోనూ, వడ్లతోనూ నిండియున్నవి. ఈవిషమపరిస్థితి చూచి ఉత్పత్తికొనుగోలుదారులసంఘంవారు గ్రామంలోని పెద్దరైతులను, షావుకార్లను బ్రతిమలాడి కొంతధాన్యం సమూలుచేసి బియ్యంగా మార్చి 2 రోజులకు సరిపడా కొలిపించినారు. మళ్ళీ వారంరోజులనుంచీ బియ్యంలేవు. ఏ రోడ్లమీద చూచినా, బియ్యంకోసం వేచియున్న గుంపులే. ఎచ్చటచూచినా అన్నార్తులహాహాకారాలే. 4 రోజులనుండీ అనేకమంది పస్తులుంటున్నారు. కొంతమంది ఒకపూట భోజనంతోనూ, కొంతమంది గంజితోనూ కాపురం గడుపుతున్నారు. ఈ ప్రాంతంలో పుట్టి ధాన్యం 500 రూపాయలకైనా దొరుకుట కష్టంగావుంది. రూపాయకు చాటుమాటుగా 7 గిద్దలు చొప్పున ముడిబియ్యం కొలుస్తున్నారు. ఇచ్చటి విషమ పరిస్థితిని స్థానిక కాంగ్రెస్ కమిటీ, కమ్యూనిస్టుపార్టీల తరపున ఆహారశాఖామాత్యులకున్నూ, జిల్లా కలెక్టరుకున్నూ తంతులద్వారా తెలియపరచినా యింతవరకూ ఫలితంలేదు. గాన వెంటనే ప్రభుత్వమువారు యీగ్రామంలో సొస్యైటీ రేషనింగ్ అమలుపర్చి ప్రజలకు బియ్యం అందించాలి. మిగుల ప్రాంతంనుండి బియ్యం తెచ్చుకొనుటకు పర్మిట్లు యిప్పించాలి. వెంటనే ప్రస్తుతావసరములకు 2 వేగన్ల బియ్యంపంపించి ఆకలిమంటలను చల్లార్చాలి. ప్రజల ప్రాణాలను కాపాడడానికి అన్ని పార్టీలూ కలిసి ప్రభుత్వంపై ఒత్తిడితేవాలి.

మైలవరం ఫిర్కానుండి దొంగ ఎగుమతులు

రాత్రిపూట పోతున్న ధాన్యపు బళ్ళ దోపిడి

మైలవరం, ఏప్రిల్ 15

బెజవాడ తాలూకా మైలవరము ఫిర్కాలోని రేషను డిపోలకు బియ్యం సక్రమముగా అందక ప్రజలు పస్తులుండవలసి వస్తున్నది. సోపి అప్పోసప్పో తెచ్చి భూస్వాములవద్ద ధాన్యంకొని జీవించుదామంటే బస్తా ధాన్యం రు 26-0-0 లు, జొన్నలు 35-0-0 లకుగాని దొరకుటలేదు. ఫిర్కాలోని జొన్నలు, ధాన్యము షైలీదులకు దళారీలకొనితెలంగాణ, గుంటూరు జిల్లాకు ఎగుమతిచేసి ధాన్యపుపుట్టి (12 బస్తాలు) రూ 400-0-0 లకు, జొన్నల పుట్టి రూ 700-0-0 లకు అమ్ముచున్నారు. ఈవిధంగా మైలవరంఫిర్కానుండి ధాన్యం, జొన్నలు, బళ్ళవెంటకావలాలతో రాత్రులందు ఎగుమతియగుచున్నవి. వస్తుతుంటున్న పేదప్రజానీకం గ్రామ అవసరాలకు ముందు ధాన్యము అట్టిపెట్టమని భూస్వాములను కోరుచున్నారు. కొన్ని గ్రామములందు గ్రామములో ఒక్కగింజకూడా లేకుండా ఇతర ప్రాంతములకు అమ్ముచున్నారు. ఆహారకమిటీలు ఈ విషయములో ఏమాత్రము పనిచేయుటలేదు. అధికారులకు ఈ ఆలోచనలేదు. ఫిర్కాలో దారాప్రమాద పరిస్థితి ఏర్పడు సూచనలుకన్నవి. రాత్రులు ధాన్యము ఎత్తుకుపోవుచున్న బళ్ళను ప్రజలు పట్టుకొనుచున్నారు. ఒకటి రెండుచోట్లపట్టుకున్నబళ్ళుకూడా చేయించ్చాయి. ప్రతి గ్రామమునందు ప్రజలు ఆందోళన చెందుచున్నారు.

వేటపాలెంలో విషమ పరిస్థితి

అన్నిపార్టీలకలిసి పనిచేయమని పట్టణకాంగ్రెసుకార్యదర్శి విజ్ఞప్తి

వేటపాలెం, ఏప్రిల్ 15

వేటపాలెం పట్టణకాంగ్రెసు కార్యదర్శి శ్రీయుత ... వున్నయ్యగారిలా ...

ఆహారధాన్యాలపంపకం చిన్నఉద్యోగుల తోడ్పాటు

చిలకలూరిపేట, ఏప్రిల్ 13

చిలకలూరిపేట యంప్లాయీస్ అసోసియేషన్ తరపున ప్రభుత్వోద్యోగులు, ఉపాధ్యాయులు, వర్తకసంఘం ఉద్యోగులు కలిసి చిన్న సమావేశమై ఆహారపరిస్థితిని చర్చించారు. బియ్యం, ఇతర కంట్రోలు వస్తువులను సక్రమంగా పంచడానికి సత్వరచర్యలు తీసికోవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు. పంపకవిధానంలో ప్రభుత్వాధికారులకు తోడ్పడుటకుగాను ఒక అడ్‌హాక్ కమిటీ నియమించారు. ప్రస్తుతం అతి క్లిష్టంగావున్న ఆహారపరిస్థితిని వివరిస్తూ ప్రభుత్వాధికారులకు టెలిగ్రాంలు యిచ్చారు.

తాసీల్దారు వద్దకు ఆకలియాత్ర

వత్తెనపల్లి, ఏప్రిల్ 15

నెలరోజులనుండి సత్తెనపల్లితాలూకాలో డిపోలలో ధాన్యంలేక ప్రజలు చాల అవస్థలు పడుతున్నారు. బ్లాక్‌మార్కెట్లలో రూపాయకు 10 గిద్దల చొప్పున దొరికే బియ్యం కూడా ఇపుడు దొరకుటలేదు. గెనుసుగెడ్డలు, గుగ్గిళ్ళు వండుకొని తిని కాలం గడుపుచున్నారు. మాదల, సత్తెనపల్లి గ్రామాలనుండి స్త్రీలు, పురుషులు రెండువందలమంది తహసీల్దారు దగ్గరికివెళ్ళి అడగ్గా ఏదో కండ్లపిరు కుడుచుటకు 2 రోజులకు 20 బస్తాలు వచ్చిపోయిన జొన్నలు ఇచ్చినారు. సత్తెనపల్లిలో స్త్రీలుకూడ వచ్చి అడిగినవారని కోపముతో ఒక స్త్రీని అరెస్టు చేయించినారు. ప్రజల వత్తిడిచేత బెయిలుమీద విడుదలచేసినారు. ఇప్పటినుండిఅయినా డిపోలలోధాన్యం లేనియెడల బెంగాలులోవలెనే తాలూకాలో ప్రజలు కరువువాత పడవలసివస్తుంది. కొబ్బరినూనెకు, అగ్గిపెట్టెలకు కంట్రోలు వున్నదన్న మాటేగాని సక్రమమైన పద్ధతిలో ప్రజలకు అందుటలేదు. సవాసేరు రు 2 ల చొప్పున కొనవలెనే పదిమందివున్న కుటుంబాలలో ఎంతమాని ఎసుతుందో, కొనుక్కునే ...

కొబ్బరిపై కంట్రోలు రద్దు

మద్రాస్, ఏప్రిల్ 16

మద్రాసు ప్రభుత్వం కొబ్బరికాయపై గల కంట్రోలును రద్దుచేసుకొనడానికి నిర్ణయించుకొంది. దానికి అనుమతి కోరుతూ కేంద్ర ప్రభుత్వానికి తంతి పంపారు.

సాహిత్య విద్యాలయం దరఖాస్తుల గడువు పొడిగింపు

సాహిత్య విద్యాలయసమితి (పల్లికోన) కార్యదర్శి శ్రీ చదలవాడ పిచ్చయ్యగారు యిలా ప్రకటించుచున్నారు:

సాహిత్య విద్యాలయంలో చేరుటకు దరఖాస్తులు తీసుకొనే ఆఖరు తేదీ 15-4-47అని ప్రకటించడమైనది. కాని యింకా చేరదలచిన విద్యార్థులు చాలామంది వున్నారు, అని తెలుపుటవలన దరఖాస్తులు, దబ్బు పంపుటకు యీనెల 25 వ తేదీ వరకు పొడిగించడమయినది.

బందరుతాలూకా యువజన మహాసభ

పెండ్రు, ఏప్రియల్ 15

బందరుతాలూకా యువజనసంఘ ప్రతినిధుల సమావేశం 10-4-47 న యన్. వెంకటేశ్వరరావుగారి అధ్యక్షతను పెండ్రులో జరిగినది. 15 గ్రామాలనుండి 40 మంది ప్రతినిధులు హాజరైరి.

మద్రాసు 'ప్రజారక్షణ' చట్టాన్ని ఖండిస్తూ, రాజకీయ ఖైదీల కోర్కెలను వెంటనేతీర్చాలనియూ, ఉపాధ్యాయుల కోర్కెలను బలపరుస్తూ, గాజుల్లంక రైతుల హక్కులకై జరుగుపోరాటమునకు యువకులంతాఅండగా నిలబడాలని మొదలగు తీర్మానములు చేసిరి.

రాత్రికి పి. రాఘవయ్యగారి అధ్యక్షతన మహాసభ జరిగింది. 1000 మందికి పైగా ప్రజలు హాజరైరి.

తూ. గో. జిల్లా యువజన కార్యవర్గ తీర్మానాలు

రాజమండ్రి, ఏప్రిల్ 14

తూర్పు గోదావరి జిల్లాయువజనసంఘ కార్యవర్గసభ ది 13-4-47 న శ్రీ సోమసుందర్ అధ్యక్షతనుజరిగెను. వివిధ తాలూకాలనుంచి ప్రతినిధులుహాజరయ్యారు. జిల్లాలోని అన్నితాలూకాల్లోను వేసవి కార్యక్రమంగా 18 వయోజన విద్యాకేంద్రాలను, 13 రాజకీయ పాఠశాలలను నడుపుటకు నిశ్చయించారు.

సమావేశంలో (1) గాజుల్లంక, నాసరం ప్రజాపోరాటాలను బలపరుస్తూ (2) మే 10 వ తేదీని పౌరస్వత్వ హక్కులపై జరుగుచున్న పోలీసు దాడులపట్ల నిరసనదినము జరపవలసినదిగా అన్ని గ్రామసంఘాలకు ఆదేశిస్తూ (3) బెజవాడలో హైదరాబాద్ కార్మిక నాయకుని నైజాం పోలీసులు బ్రిటిష్ పోలీసులతో కలసి పట్టుకొని అరెస్టుచేసిన చర్యపట్ల అసమ్మతి తెలుపుతూ వెంటనే విడుదల చెయ్యవలసినదిగా కోరుతూ తీర్మానములు జరిగెను.

పట్టియిచ్చినవారికి రు 25 లు బహుమతి

ఈ క్రింది గుర్తులుగల గేదె ఎవరికైనా దొరికినచో, సైబహుమతిపొందండి. గేదె సవస్సుతెస్పగోధుమ దేశవాళీజాతిరోక స్త్రీర్ది, వల్లరంగు, ముదుటితెల్లమచ్చ, వెనక దెక్కలు తెలుపు, ముందు దెక్కలు ఒక్కటిపి మాత్రమే తెలుపు, వెనుకకాళ్ళదెక్కలపైన కొద్దిగాతెలుపు, తవకతోక, కొరిగా సాపుగా బలంగాయుంటుంది. రెండవయీత పాడిమీదనున్నది. కొమ్ములు మెడదగ్గరకు వంగినవి. అందొకటి రెండవదానికంటె లోపంపుగా మందును.

ఇట్లు

చెరుకూరి రామకోటయ్యగారు, యలమర్రు (పోస్టు) కృష్ణాజిల్లా.

లేఖలు

★

ఐ. యల్. టి. డి. కంపెనీగుమస్తాగోడు

పొన్నూరు, ఏప్రిల్ 16

ఐ. యల్. టి. డి. కంపెనీవారు గుమాస్తాలకొరకు పరీక్షలు పెట్టగా, ... పరీక్షలో ఉత్తీర్ణులమైనాము. తర్వాత ... బ్రాంచిలో చేరి పనిచేసినాము. ... క్రొత్తకాండిదేట్లు గూడా పనిచేసినారు. మేము చేరి 16 రోజులతర్వాత ... గురించి ఒకేసమాయము ... మేనేజరుగారు తీసివేసినారు. ... యిచ్చినారు.

దరిమిలా వారమురోజులకు ... కొంచె తక్కువ 4 గురును ... నన్ను వారమురోజుల తర్వాత ... పలసినదిగా చెప్పినారు. ... యములు వీరికి సపరిసవ ... చెప్పి పరీక్షకు హాజరు కానటువంటి ... రోజు కూలీమీద తీసికొని, వారికే ... పనులు, అనగా ... లను చేయించుకొనుచున్నారు. ... 4 గురు గుమాస్తాలను తీసికొని ... కొనకుండుటకు కారణములు ఏమియో ... తెలియకున్నవి. పరీక్షలో ... నన్ను తీసికొనక, రోజుకూలీమీద గుమాస్తాలను తీసికొనుట చాల అన్యాయం.

— పి. సూర్యనారాయణమూర్తి

పందలపాక కార్మికుల జీతాలు

రాజమండ్రి, ఏప్రిల్ ...

నేను యీనెల 7వ తేదీన పందలపాక ... మిల్లు కెళ్ళాను. గుమాస్తాల ... జీతం రు 16 లు, ... సెక్షన్‌లోని ... లకు రెంతనా కూలి ఇస్తున్నారు. ... రోజుకు 6 అణాలు.

మా మిల్లులో (రాజమండ్రి పేపరుమిల్లు) స్త్రీకి రోజుకి రు 0-10-0 మంచి 0-14-0 వరకు ఆదాయం వస్తోంది. ... చాలటం లేనందున ఆందోళన చేయగా ... అడ్జుడికేషన్ కు వేశారు. ... హెచ్చుచేసుకోగల్గాం.

పందలపాక కార్మికులు యింత ... జీతాలతో పనిచేయటం దుర్భరం కదా!

అందుకే ఆ కార్మికులు తమ జీతాలు పెంచాలని, లోగడ ఒట్టీ యిచ్చిన ... అమలు జరుపవలెనని కోరుతున్నారు. ... యజమాని అంగీకరించక ... గొడుతున్నారు. ఈ యజమాని ... ఒక్కొక్క బాలికకు రోజుకి 0-0-3, ... యిచ్చి పనిచేయించుకొనేవాడట.

కార్మికులకు ఎట్టి వినోదమైన ... ర్యాలూలేవు. దినమంతా కష్టపడేస్త్రీ ... బాలికకు 0-2-0 వస్తుంది.

కావున ఆ కార్మికులకు న్యాయం ... చేస్తూ అనార్డులు అమలు జరిపించాలని ప్రభుత్వాన్ని కోరుచున్నాము.

కూండ్రపు అప్పారావు.

(రాజమండ్రి పేపరు మిల్లు కార్మికుడు)

షైలర్ల యిబ్బందులు

రాజంపేట, ఏప్రిల్ ...

రాజంపేటతాలూకాలోని షైలర్లు ... 500 మంది దారపుకిక్కులను, లైసెన్సు ... కును దాల యిక్కట్లు పడుచున్నారు. ... రీలు 0-2-8 కు అమ్మవలసినది 5 ... అణాలకు అమ్మబడుచున్నది. అధికా... సమయమునకు దొరకదు. లైసెన్సు ... బ్లాక్‌మార్కెట్‌లోతప్ప వేరుగా దొరుకదు. ... ఈ కష్టములను తొలగించు ... తాలూకాలోని సైండర్లు చిన్న సమావేశ... సొమ్మందుగురితో కూడిన కార్యవర్గము ... ఎన్నుకొన్నారు.

ఈ కార్యవర్గం టెక్స్‌టైల్ ... తోను, ఇతర అధికారులతోను సంప్రదించి ... ఈ 500 మిషన్లకు సరిపోవు దారము ... లైసెన్సుదారును తాము స్థాపించుకొను స్టోరు ... వకుగాని, తాము నియమించిన షాపువారికి ... అందునట్లు యేర్పాటు చేయవలయునని ... పత్రములను పంపినారు.

అధికారులు ఈ విషయంలో తగు ... తీసికోవాలి.

ఎస్. ఏ. బాషా.

కాంగ్రెసు - లీగుల మధ్య సంప్రతింపులు జరగాలి

ఫలించకుంటే మధ్యవర్తికి వొదులుదాం

సూరత్ సభలో పటేల్ ఉపన్యాసం

సూరత్, ఏప్రియల్ 16

నేటి సాయంకాలం సూరత్‌లో ఒక బహిరంగసభలో తాత్కాలిక ప్రభుత్వపు పోలీసుశాఖామంత్రి సర్దార్ పటేల్ ఉపన్యసించారు. సరసన ఆల్లవేదుతూన్న జనం సరలలేదు. ఆయన ఇల్లా ఉపన్యసించారు:

"బ్రిటిష్‌వాళ్ళు దేశం వొదిలిపోతామంటున్నారు. ఇటువంటిఘటన చరిత్రలో ఎప్పుడూ జరగలేదు. రక్తపాతంతో పనిలేకుండా వాళ్ళుపోతున్నారు. వాడు పోయినాక భారతీయులు తన్నుకుంటూరా, పరిపాలన నిర్వహించుకొంటారాయని ప్రపంచదేశాలన్నీ కనిపెట్టి చూస్తూన్నాయి. విదేశీరాయబారులు, పత్రికా విలేఖరులు నిత్యం వార్తలు పంపుతున్నారు.

"అధికార వాంఛతో మనం పశువులకన్న కనాకష్టం అయిపోయాం. మానవత్వం లేకుండా పిల్లలను, స్త్రీలను కూడా చంపుకొంటున్నాం. ఒకరినొకరు చంపుకొని ఇటువంటి మంచి అవకాశాన్ని జారవిడుచుకొన్నామా ప్రపంచమనలను తిట్టిపోస్తుంది.

"ఇంతకాలంగా కలవరించిన స్వరాజ్యం వస్తూంటే ఎందుకీ భయం? ముస్లిములు, హిందువులు, సంస్థానాధీశులు కూడ ఈనాటి పరిస్థితులకు భయపడుతున్నారు.

లీగ్‌ను చర్చలకు పిలిచాం

"మనకలహాలు పరిదిద్దుకునేందుకు చర్చలకై ప్రతినిధులను పంపమని లీగుకు 10 రోజులక్రితం కబురుపంపించాం. వారు ఆ ప్రతిపాదనను లీగ్ వర్కింగ్ కమిటీ ముందు పెడతామంటున్నారు.

"మనకున్న విభేదాలను సవ్యంగా పరిష్కరించు కొనలేకపోతే 1948 జూన్ నాటికి అధికార స్వీకారానికి సిద్ధంగా వుండలేము. కాంగ్రెస్-లీగు ప్రతినిధులు చర్చించి, ఒక సమాధానానికి రాలేకపోతే అప్పుడు మధ్యవర్తి నిర్ణయానికి పెట్టవచ్చు. అప్పుడూ కుదరకపోతే దేశం అదృష్టం అనుకుందాం.

సంస్థానాధీశులకు అభయం

"సంస్థానాధీశులు కూడ, కాపీనమువుతుందో చూద్దామని కనిపెట్టుకు కూర్చున్నారు. ఒకమూల బ్రిటిష్‌వాళ్ళే అధికారం వప్పచెప్పి పోతూంటే ప్రజలకింకా ప్రభుత్వం దిద్దుకొనే శక్తి రాలేదని సంస్థానాధీశులు అనడానికి వీలులేదు. వచ్చి రాజ్యాంగసభలో చేరండి. ఎన్నుకొన్న ప్రతినిధులను పంపండి.

"హరిజనులకు, ముస్లిములకు, సంస్థానాధీశులకు న్యాయం కలగచేస్తామని కాంగ్రెస్ హామీ యిస్తూంది. కాంగ్రెసుకే అధికారం వుండాలనే వాంఛ ఎప్పుడూలేదు. ప్రజల క్షేమంకోసం, పరిశ్రమలు, ప్రపంచవ్యాపారము వృద్ధిచేయడానికే కాంగ్రెసు అధికారం తీసుకొందాం రమ్మంటూంది.

సమ్మెలకు కారణం అధికార వాంఛయేనట

"కాంగ్రెసులోని చిన్నతరగతి నాయకులలో అధికారంకోసం కాపత్రయం ఎక్కువయింది. నా వుద్దేశంలో దేశవ్యాపితంగా జరుగుతూన్న సమ్మెలకు మూలం అదే, 15 వేలు కూడుకొంటే, లేకపోతే ఇంగ్లీషు వాళ్ళకి దేశం వదలకూడదనే భావం ఏర్పడవచ్చును.

"8500 మంది బొంబాయి ట్రాంవే కార్మికుల సమ్మె మూలంగా లక్షలకొలదిమంది ఇబ్బందిపడ్డారు.

పోలీసులు ప్రజాసేవకులట

"సైన్యాలు పెత్తే రోజులు పోయినాయి. ఇప్పుడు అసిపళ్ళు, పోలీసులు ప్రజాప్రభుత్వ సేవకులుగా అంగీకరించాలి.

"మనం ప్రభుత్వనిర్వహణకై రాలమంది యువకుల్ని తయారుచేసుకోవాలి. ఇదివరకు జపాన్ ఆశియాలో ప్రాముఖ్యత వహించి వుండేది. అదిసామ్రాజ్యవాద ధోరణి పట్టిందాక పతనం అయింది. యూరోపు-ఆశియాలు నేడు అలసిపున్నాయి. భారతదేశం ప్రపంచ దేశాలలో అగ్రస్థానం వహించగల అవకాశంవుంది."

కార్మికుల దుస్థితి సమ్మెలకు కారణమే కాదు

సూరత్ జిల్లా, నగరకాంగ్రెస్ సేవకుల సభలో ఉపన్యసిస్తూ సర్దార్ పటేల్ మాట్లాడారు:

సమ్మెలు అధికంగా రావడానికి కార్మికుల దుస్థితి కారణం కాదాయని ఒకరు అడుగగా 'కాద'ని సర్దార్ చెప్పారు.

నాయకత్వ కోసం తగులాడటమే దానికి కారణమని చెబుతూ ఆయన ఇల్లాగ అన్నారు:

"ఈ వేళ కార్మికులకున్నపాటి కూడ ఆదాయంలేని జనం ఎన్నో కోట్లమంది వున్నారు. గ్రామాల్లో వ్యవసాయ దారులను చూడండి. వాళ్ళుపస్తుచేద్దామన్నా పని చూపించేవారుకూడా లేరు. అందుచేత దారిద్ర్యం పోయిదే ఎవరికీ సౌకర్యాలమాట ఎత్తడానికి అవకాశంలేదు.

"కాంగ్రెసు పెట్టుబడిదారులను బలపరుస్తూందని కమ్యూనిస్టులు ప్రచారంచేస్తున్నారు. కాంగ్రెసెప్పుడూ బీదల అభివృద్ధికే పని చేస్తూంది.

"ఒకరికి పంచడానికి దేశంలోవున్నది మాత్రం ఏమిటి?"

భారతపరిశ్రమల అభివృద్ధికి పారిశ్రామికుల సూచన

మ్యాడ్రిడ్లీ, ఏప్రిల్ 15

అఖిలభారత పారిశ్రామిక యజమానుల మహాసభ అధ్యక్షుడు సర్ యం. విశ్వేశ్వరయ్య మహాసభను ముగిస్తూ ప్రస్తుతం మన దేశంలోని రాజకీయ పరిస్థితిని పారిశ్రామిక అభివృద్ధికి సంబంధించినంతవరకు విమర్శించారు. ప్రభుత్వపు పారిశ్రామిక విధానాన్ని గురించి ఒక తీర్మానం చేస్తూ, ప్రస్తుతం ప్రభుత్వం ఎగుమతులు, దిగుమతుల విషయంలో అనుసరించే విధానాన్ని విమర్శించారు. ఆ విధానం మన దేశాన్ని పారిశ్రామికంగా ముందుకు తీసుకొని పోక పోగా, చిన్న పరిశ్రమల అభివృద్ధిని అరికట్టుతుందని తెలియజేశారు. ఈ క్రింది హంగులతో సంపూర్ణమైన వ్యాపారపాలసీని నిర్ణయించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరారు.

మన పరిశ్రమల కవసరమగు యంత్రాలు ముడిపదార్థాలు తేలికగా రవాణా అయేటట్లు దిగుమతుల కంట్రోలువిధానం నిర్ణయించాలి.

మనదేశంలో పరిశ్రమలకు కావలసిన ముడిసరుకులను విరివిగా సరఫరా చేయడానికి వీలుగా విదేశవస్తువులను సేకరించవలసిందిగానూ, మనదేశానికి కావలసిన యంత్రాలు, యితర పరికరాల దిగుమతులపై సుంకములను ఎక్కువగా తగ్గించడమో లేక అసలు తీసివేయడమో జరగాలని కోరారు.

మనదేశంలోని పారిశ్రామిక యజమానులకు తమ వర్తక వ్యాపారాలను అభివృద్ధి చేసుకొని ఇతర దేశాలలో క్రొత్తమార్కెట్లు సంపాదించుకోడానికి వీలు కల్గించాలన్నారు.

భారత పారిశ్రామికులు, వర్తకులు తమ సరుకులను ఎగుమతులు చేయడానికి వలయు డబ్బును అప్పుయివ్వడానికి ప్రభుత్వం ఒక ఆర్థిక సంస్థను ఏర్పరచాలని కోరుతూ తీర్మానించారు.

మన పరిశ్రమలను అభివృద్ధిచేయడానికై విదేశీ పెట్టుబడిని దిగుమతి చేసేవిషయం మహాసభలో చర్చించి, కొన్నిరకాల పరిశ్రమలకు విదేశీపెట్టుబడి అవసరమని తలచారు.

మడగాస్కర్ ప్రజా ప్రతినిధుల అరెస్టు

విడుదలకు కమ్యూనిస్టు మంత్రుల ఆందోళన

పారిస్, ఏప్రిల్ 16

మడగాస్కర్ ప్రజల తిరుగుబాటుకు కారకులనే నెపంమీద ఫ్రెంచిశాసనసభలోని అయిదుగురు మడగాస్కర్ ప్రతినిధులను ఫ్రెంచి అధికారులు ఇటీవల అరెస్టుచేశారు.

ఈవేళ ఫ్రెంచిమంత్రివర్గ సమావేశంలో ఈ అరెస్టులపై చర్చ జరిగింది. కమ్యూనిస్టు మంత్రులు అరెస్టులను తీవ్రంగా ఖండించారు. వారిని వెంటనే విడుదల చేయాలని కోరారు. కాని, మిగతా మంత్రులు కమ్యూనిస్టులను వ్యతిరేకించారు. శాసనసభ్యులను అరెస్టుచేయకూడదు అనే సూత్రం వీరి విషయంలో వర్తిస్తుందో వర్తించదో పరిశీలించడానికి ఒక కమిటీనిదుబ ఈ విషయాన్ని పెట్టడానికి చివరకు నిర్ణయించారు.

జర్మనీని నిరాయుధం చేయడం

లోపభూయిష్టమైన అమెరికా ప్రతిపాదన: సోవియట్ నిరాకరణ

మాస్కో, ఏప్రిల్ 15

జర్మనీని నిరాయుధం చేయడం గురించి విదేశాంగ మంత్రుల సభలో అమెరికామంత్రి మార్షల్ ఒక ముసాయిదా ఒడంబడికను పెట్టారు. దానిపై అసలు ఒడంబడికను తయారుచేయడానికి సర్వాధికారాలుగల ప్రతినిధులను నాలుగు ప్రభుత్వాలూ వెంటనే నియమించడం మంచిదన్నాడు. లేనిపోని వివరాల్లోకి పోవడం తనకు ఇష్టంలేదని ఖచ్చితంగా చెప్పారు. బ్రిటన్, ఫ్రాన్సులు అందుకు అంగీకరించాయి.

కాని, ఎన్నో లోపాలతో కూడుకొని ఉన్న ఆ ముసాయిదాను ఒడంబడికకు ఆధారంగా తీసుకోడానికి సోవియటు మంత్రి మాలొటావ్ అంగీకరించలేదు. ఇంత ప్రధానమైన విషయంలో వివరాలు తీసుకోకపోవడం చాలా ప్రమాదకరం కాగలదన్నాడు. దీనిలోని లోపాలను మాలొటావ్ వివరించాడు.

జర్మనీలో నాజీ నిర్మూలనను గురించి ముసాయిదాలో ఒక్కమాటకూడా లేదు.

లోగడ జర్మనీ మిలటరీ శక్తి కంతటికీ వెన్నెముకగా ఉండిన రూర్ రాష్ట్రంపై నాలుగు అగ్రరాజ్యాల కంట్రోలు ఉండాలన్న ప్రధానాంశం లేదు.

నాజీ దురాక్రమణ యుద్ధాలను ప్రోత్సహించిన గుత్త వ్యాపార సంస్థలను, జమీందారీలను రద్దు చేయాలన్న అంశం లేదు.

వ్యవసాయ సంస్కరణలను గురించి పేర్కొనలేదు.

ప్రజాతంత్ర పునర్నిర్మాణం జరగాలన్న షరతుకూడా లేదు.

ఇప్పటి మిత్రరాజ్య కంట్రోలును రద్దు చేయడం గురించి అంతా అస్పష్టంగావుంది.

ప్రధానమైన ఈ లోపాలతో, జర్మనీ నిరాయుధ ఒడంబడికను చేయడమంటే, అక్కడ కావలసిన మార్పులేవీ జరక్కుండానే విడిచిపెట్టడమవుతోందనీ, జర్మనీ తిరిగి ముమ్మటిదశకు పోయేఅవకాశం కలిగించడమవుతుందనీ వేరే చెప్పనక్కరలేదు.

దీనిని గుర్తించి, మాలొటావ్ ఈ లోపాలను సరిచేయడానికి తగిన సవరణలు ప్రతిపాదించారు.

మార్షల్ చిందులు

ఈ సవరణలను అంగీకరిస్తే, తాను ప్రతిపాదించిన ఒడంబడిక పూర్తిగా తలక్రిందు లవుతుందని, అమెరికా మంత్రి మార్షల్ చిందులు త్రొక్కారు. లేనిపోని ఇతర విషయాలు సన్నిటినీ తెచ్చిపెడుతున్నాయని మాలొటావ్ సవరణలు వ్యక్తరావ్యము చెప్పారు. జర్మనీలో ప్రజాతంత్ర సంస్కరణలు జరగడం తనకు ఇష్టం లేదనే విషయాన్ని బహిరంగంగానే బయటపెట్టాడు.

ఈవేళటి దర్భార్లో ఈ సమస్యపై ప్రతిష్టంభన ఏర్పడింది. దీనికి కారణం మాలొటావ్ అని మార్షల్ అన్నాడు.

తరువాత ఆస్ట్రియాసమస్యను చర్చకు తీసుకున్నారు.

హత్యకల్లోలాలు పోవాలి

గాంధీ - జిన్నాగార్ల విజ్ఞప్తిని ప్రజలంతా పాటించాలి

స్టేట్ కౌన్సిల్ సభ్యుల ప్రసంగం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16

దేశంలో జరుగుతున్న చట్టవిరుద్ధ చర్యలను హింసాకార్యాలను తీవ్రంగా ఖండించుతూ గాంధీ - జిన్నాలు చేసిన సంయుక్త ప్రకటనను యివ్వాళ స్టేటుకౌన్సిల్ సమావేశంలో ఆమోదిస్తూ ఉపన్యాసాలివ్వబడ్డాయి. అన్నిపార్టీల నాయకులు కాంగ్రెసు, లీగు, సిక్కు, క్రైస్తవ ప్రతినిధులు అందరూ దేశంలో అందరినీ పెద్దలనూ, చిన్నలను హింసాకార్యాలు ప్రోత్సహించే ఉపన్యాసాలు గాని, వ్రాతలుగాని చేయవద్దని కోరారు.

ఇవ్వాళ ప్రశ్నోత్తరాలయిన తరువాత కాంగ్రెసుపార్టీ నాయకుడు శ్రీ జి. యస్. మోతీలాల్ ప్రస్తుతం దేశంలో జరుగుతున్న అల్లకల్లోలాలపై ఉపన్యసిస్తూ "దేశంలో ఇటీవల జరుగుతున్న దోపిడీలు-హత్యాకాండకు మనందరి హృదయాలు తరుక్కొని పోతున్నాయి. దేశంలో అల్పసంఖ్యాకులపైన ఎన్నో దౌర్జన్యాలు జరుగుతున్నాయి. ఈ పరిస్థితులకు నిజమైన ప్రతిహిందూ, ప్రతి ముస్లిం ఉలిక్కిపడక మానరు."

మోతీలాల్ తన ఉపన్యాసాన్ని ముగిస్తూ యీ అన్నదమ్ములమధ్య కొట్లాటను - రక్తపాతాన్ని వెంటనే ఆపడానికి ప్రభుత్వం తగు చర్య తీసుకోవాలని హెచ్చరించుతూ, సంయుక్త ప్రకటనను హృదయపూర్వకంగా బలపరచారు.

శాంతిని కాపాడటంలో పత్రికారచయితల బాధ్యత

ముస్లింలీగు పార్టీనాయకుడు మహమ్మద్ పాద్షా ఉపన్యసించుతూ ప్రభుత్వం వెంటనే యీ అరాచకాన్ని అణచివేయాలనే మోతీలాల్‌గారి సూచనను బలపరచారు.

తరువాత గాంధీ-జిన్నాల సంయుక్త ప్రకటనను ఉదహరించుతూ, యీ ఇద్దరు గొప్ప నాయకులు యీ హత్యాకాండను ఖండిస్తూ సంయుక్తప్రకటన చేయడం చాల సంతోషించదగ్గది. దేశంలో అందరూ ముఖ్యంగా ఆ గొప్పనాయకుల అనుచరులు ఇప్పుడైనా వారి నాయకుల సలహాను పాటిస్తారని ఆశిస్తున్నాను. రాజకీయ ఉద్దేశ్యాలను సాధించడంకోసం బలప్రయోగము ఎన్నటికీ తగదనే నాయకుల అభిప్రాయంతో సంపూర్ణంగా ఏకీభవిస్తున్నాను. వారి ప్రకటన దేశంలో చాలవరకు శాంతిని కాపాడడానికి ఉపయోగపడుతుందని ఆశిస్తున్నా" అని తన ఉపన్యాసాన్ని ముగించారు. పండిత హృదయనాథ కుంజ్రూ ఉపన్యసించుతూ దేశంలోని గొప్పనాయకులిద్దరూ సంయుక్తప్రకటన చేయడానికి చొరవ తీసుకొని కృషి చేసిన వైస్రాయిని అభినందించాడు. దౌర్జన్యాన్ని పేరేపించే వ్రాయకుండ ఉండే బాధ్యత పత్రికా రచయితలదని చెప్పారు.

నేడుజరిగే దుస్సంఘటనలకు తలలు వంచాలి

తాత్కాలిక ప్రభుత్వసభ్యుడు అబ్దుర్ నిష్తార్ మాట్లాడుతూ, నేడు మనదేశంలో జరిగే దుస్సంఘటనలకు అందరం సిగ్గుతో తలవంచుకోవాలనీ, మనం పశువుల స్థితికి దిగజారిపోకుండా కాపాడుకోవాలని చెబుతూ శాంతిని కాపాడే విషయంలో పత్రికా రచయితల బాధ్యతను గురించి హెచ్చరించారు.

డాక్టరు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ గాంధీ-జిన్నాల విజ్ఞప్తిని అందరూ పాటించవలసిందిగా కోరారు.

అమెరికామంత్రి స్టాలిన్‌ను కలుసుకున్నాడు

ఈవేళ విదేశాంగమంత్రుల సమావేశానంతరం అమెరికామంత్రి జార్జి మార్షల్ స్టాలిన్‌ను కలుసుకోడానికి క్రెమ్లినుకోటకు వెళ్ళారు.

మా యిద్దరినీ అభాసపరచకండి

బీహారు ప్రజలకు గాంధీజీ

పాట్నా, ఏప్రిల్ 16

ప్రార్థనానంతరం నేడిక్కడ జరిగిన సభలో గాంధీ - జిన్నాలు ప్రజలకుచేసిన విజ్ఞప్తిపై గాంధీజీ ఇలా చెప్పారు:

"మమ్మల్ని ఇద్దరినీ (తననూ, జిన్నానూ) ప్రపంచంముందు అభాసపాలు చేయకండి. సంతకం పెట్టేటప్పుడు హిందువుల ప్రతినిధిగా గాక అన్ని మతాలవారికీ ప్రతినిధిగా సంతకం పెట్టాను. జిన్నాసాహెబ్ ముస్లిములొక్కరికే ప్రతినిధిగాగా, భారతీయుల ప్రతినిధిగా సంతకం పెట్టారు. ఆయన దేశంకోసం ఎంతో త్యాగం చేసినవారే. మమ్మల్ని ఇద్దరినీ అభాసపెట్టరని విశ్వసిస్తున్నాను.

"వేరువేరు పార్టీల పత్రికలు ప్రజలను ఉద్రేకపరచకుండా వ్రాయాలని నా ప్రార్థన."

నేటి మధ్యాహ్నం చంపారన్‌నుండి హిందూ-ముస్లిం రైతులు, స్త్రీలు, పురుషులు కూడ వచ్చి, ప్రభుత్వం అనుసరిస్తూన్న పద్ధతులవలన తమ భూములు ఇతరులచే అపహరించబడుతున్నాయని చెప్పుకొన్నారు. ఆ విషయమై మంత్రివర్గంతో మాట్లాడతామని ఆయన హామీ యిచ్చారు. ప్రార్థనాసభ అనంతరం మంత్రివర్గ సభకు గాంధీజీ వెడలారు.

నిన్నటి సాయంకాలం ప్రార్థనాసభలో, ఎండల వేడి వలన తాము ఇంతవరకూ చేస్తూన్నట్లు విశేషంగా గ్రామాలు వెంబడి సంచారం చేయటంలేదని గాంధీజీ చెప్పారు. తాము బీహారులో ప్రజలను శాంతిపరచగలిగితే నౌఖాలీ ముస్లిములు దౌర్జన్యాలను జరపకూడదని చెప్పుతూ గాంధీజీని త్వరలోనే నౌఖాలీనుంచి తిప్పించవేశారన్న సూచనను నిరసించారు.

హిందూ, సిక్కులకు రక్షణ యిస్తాం

మాజీ కేంద్ర శాసనసభ్యుని వాగ్దానం

లాహోరు, ఏప్రిల్ 16

మాజీ కేంద్రశాసన సభ్యుడు, పశ్చిమ ముస్లింలకు మతనాయకుడు అయిన మఖ్దూమ్ మురీద్ హుస్సేన్ ఖురేషీ ఒక ప్రకటనచేస్తూ ముల్తాన్ డివిజనులో హిందువుల, సిక్కుల, ప్రాణాలను, ఆస్తులను తాను, తన మతీయులు కాపాడుతామని వాగ్దానం చేశారు.

Edited, Printed & Published by Katragadda Rajagopala Rao at the Prajasakti Press, Mochalrajapuram, Bezwada.

END OF ISSUE